# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 64 | వరంగల్ | బుధవారం, 19 నవంబర్ 2025 | పేజీలు : 03


## జోరుగా ఇసుక

# దందా!

### మూడు పువ్వులు..

### ఆరు కాయలుగా వ్యాపారం

- చక్రం తిప్పుతున్న ఓ గిరిజనుడు
- వ్యాపారంలో ఆరితేరిన మహా 'మాయ గాడు' నరసింహుడు!
- మాయమాటలతో అధికారులను మచ్చిక చేసుకోవడం ఆయన నైజం



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఇసుక వ్యాపారం గట్టు చప్పుడు కాకుండా కొనసాగుతోంది. వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై ఈ దందాను కొనసాగుతున్నారు. మూడు పువ్వులు.. ఆరు కాయలుగా ఇసుక వ్యాపారం కొనసాగుతోంది. అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లోపం ఇసుక వ్యాపారులకు వరంగా మారుతుందనే వినికిడి కాస్త గట్టిగానే వినిపిస్తోంది. ముఖ్యంగా రాత్రులల్లో ట్రాక్టర్ల శబ్దాలతో ఆయా మార్గాల్లోని తండాలు, గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా మారుతుందని ప్రజలు ఆపోతున్నారు. ప్రశాంతత నిద్ర కరువైతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నరసింహుడి మాయాజాలంతో..

కొడకండ్ల మండలంలోని ఓ తండాకు చెందిన గిరిజనుడు అక్రమ ఇసుక వ్యాపారానికి పెద్ద దిక్కుగా మారుతున్నాడు. దశాబ్దాలుగా తనదైన స్టైల్ లో అక్రమంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ముఖ్యంగా పాలకుర్తి మండలంలోని పెద్ద పెద్ద గ్రామాలతో పాటు పాలకుర్తి పట్టణాన్ని టార్గెట్ చేసి అక్రమ రహదారుల్లో నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను సరఫరా చేస్తున్నాడు. ఆయన ఆధీనంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల యజమానులు ఉండటం విశేషం. అయనా చెప్పే మాటలకు ఎదురు ఉండదు. ఆయనే పెద్ద దిక్కుగా మరి, చెప్పిందే వేదంగా తన దందాలు కొనసాగిస్తాడు. నాణ్యమైన ఇసుకకు పేరు పొందిన దేవరప్పుల వాగు నుంచి ప్రతి రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుకను తోడుస్తున్నాడు మాయగాడు. దీంతో సమీప వ్యవసాయ భూముల్లో భూగర్భ జలాలు క్రమంగా పడిపోతున్నాయి. సకాలంలో పంటలకు నీరు లేక పచ్చని పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. అక్రమ ఇసుక వ్యాపారాన్ని ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

### అడ్డుకునేది ఎవరూ.. ఆపేదెవరూ..

నరసింహుడి హయాంలో ఇసుక వ్యాపారం ప్రతిరోజు కొనసాగుతోంది. తనుకు ఎదురు లేకుండా పోతుంది. ఆపేదెవరు అడ్డుకునేది ఎవరు అనే రీతిలో ఆయన అక్రమ ఇసుక దందాలు కొనసాగిస్తున్నాడు. ఏ సమయంలోనైనా అధికారులు, పోలీసులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటే ఆయన చేసే డ్రామాలు అంతా ఇంతా కావు. ఏదో విధంగా సెటిల్ చేసుకోవడం ఆయన నైజం. కుదరకపోతే మరుసటి రోజు తెల్లారేసరికి పోలీస్ స్టేషన్ ప్రాంగణానికి చేరుకుంటాడు. మాయ మాటలు చెప్పి అధికారులను మంచిగా చేసుకుని ట్రాక్టర్లను క్షణాల్లో విడిపించుకుని పోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది.

### నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లతో మాయగాడి దందా

ఇసుక వ్యాపారానికి ఉపయోగించే ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు ఇతరాత్ర నెంబర్లు కానరావు. ప్రధాన కూడలి వెంబడి అవి రాకపోకలు సాగించిన నెంబర్ ప్లేట్లు లేకపోవడంతో సీసీ కెమెరాలలో కనిపించే ట్రాక్టర్లను పోలీసులు గుర్తించడం సవాల్ గా మారుతుంది. ముందుగా ద్విచక్ర వాహనాలపై అ మాయగాడి మనసులు రిక్కీ నిర్వహించి అనంతరం అనుకున్న ప్రదేశాలకు తరలిస్తారు. ఇసుక అక్రమ వ్యాపారం చేయడానికి కొందరు పోలీసులు, అధికారులు కూడా సహకరిస్తున్నారని వాదనలు కూడా వినిపిస్తున్నాయి.





## నీటి నిల్వ కార్యక్రమాల్లో

# జిల్లాకు ప్రత్యేక అవార్డు


2


- దేశంలోని దక్షిణాది జిల్లాలోని ద్వితీయ స్థానం
- ఢిల్లీలో అవార్డు, ప్రశంస పత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా



## మత్స్యకారుల ఉపాధి కల్పనే

# ప్రభుత్వ లక్ష్యం


3


- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



# నీటి నిల్వ కార్యక్రమాల్లో జిల్లాకు ప్రత్యేక అవార్డు

- **దేశంలోని దక్షిణాది జిల్లాలోని ద్వితీయ స్థానం**
- **ఢిల్లీలో అవార్డు, ప్రశంస పత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచాయ్ - జన్ భాగీధారీ కార్యక్రమంలో సౌత్ జోన్‌లో జనగామ జిల్లాకి ద్వితీయ స్థానం దక్కింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. కోటి నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. మంగళవారం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పురస్కారం అందుకున్నారు.

**వర్షపు నీటిని ఒడిసిపట్టే ప్రయత్నంతో..**

2024-25 ఆర్థిక సంవత్సరంలో జల్ సంచాయి జన్ భాగీ దారిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయలలో చేపట్టిన కార్యక్రమాల వివరాలు. 1.వర్షపు నీటి ఇంకుడు గుంతలు 2.రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ 3.బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ 4.పాం పాండ్స్ 5.చిన్న నీటి ఊట కుంటలు 6.కాంటూరు కందకాలు 7.మ్యాజిక్ సోక్ పిట్స్ 8. చెక్ డ్యామ్స్ ఇట్టి పనులు జాతీయ ఉపాధి హామీ పతకం నిధులతో జిల్లాలోని 281 పంచాయతీలలో అవసాలలో 30569 పనులను చేపట్టగా భూగర్భ జల నీటి మట్టం పెరిగింది. తద్వారా త్రాగు, సాగు నీటి ఏడ్డది లేకుండా పోయింది, ఇట్టి పనులను కేంద్ర జల్ శక్తి శాఖ గుర్తించి జిల్లా కు జల పురస్కారం క్రింద ఒక్క కోటి నగదు రూపాయలు ఇచ్చింది. రిజ్వాన్ భాషా షేక్ 24 జూన్ 2025 రోజున మన జిల్లా మన నీరు అనే నినాదం తో.. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో తక్కువ ఖర్చుతో వర్షపు నీటి ఇంకుడు గుంత నిర్మాణాన్ని ప్రారంభించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు తగు సూచనలు చేస్తూ జిల్లాలోని ప్రతి గ్రామ మండల, జిల్లా, స్థాయి అధికారులకు టార్గెట్ ఇచ్చి చేసేలా ప్రోత్సహించారు. తక్కువ ఖర్చు తో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఇప్పటి వరకు 7350 నిర్మాణం పూర్తి కాగా.. వచ్చే సంవత్సరం మార్చ్ 31 వరకు సుమారు 50000 వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మిచాలని కలెక్టర్ జిల్లా లోని అధికారులకు, సామాజిక సంస్థ లకు, ప్రజలకు తెలిపారు. జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## సమాజ శ్రేయస్సు కోసం
# అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ

**నశాముక్త్ భారత్ అభియాన్ వార్షికోత్సవం**

**పాలకుర్తి వాణి, జనగామ:** మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పింకేష్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోం అధ్యక్షతన కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా అధికారులు, ఐడిఓసి, కలెక్టరేట్ కార్యాలయ అన్ని ఆఫీసుల సిబ్బందితో పాల్గొన్నవారికి అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలికి అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండరాములు పాల్గొన్నారు.



# పెళ్లి వేడుకలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హన్మకొండలోని మయూరి గార్డెన్లో కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ రామకోటి అల్లుడు సురేష్ నాయక్ - వనిత వివాహ మహోత్సవంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని సందడి చేశారు నియోజకవర్గ నాయకులతో ఆమె ముచ్చటించి ఆప్యాయంగా పలకరించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, సుఖసంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఏఈ

**పాలకుర్తి వాణి, వనపర్తి:** ఏసిపి అధికారులకు మరో అవినీతి తిమింగలం చిక్కింది. వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఎన్ హర్షవర్ధన్ రెడ్డి ఏదుల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు దగ్గర ట్రాన్స్ఫారం మంజూరు కోసం 40 వేల రూపాయలు డిమాండ్ చేశారు. 20వేలు ముందు ఇవ్వాలి, ట్రాన్స్ఫారం వచ్చిన తర్వాత మరో 20 వేలు ఇవ్వాలి అని ఒప్పందం చేసుకున్నారు. దీనిలో భాగంగా 20 రూపాయలు రైతు నుండి డబ్బులు తీసుకుంటుండగా మహబూబ్ నగర్ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా ఆయనను పట్టుకున్నారు. అతనిని నేడు నాంపల్లి కోర్టులో హాజరు పరచున్నట్లు ఏసీబీ డిఎస్పి సిహెచ్. బాలకృష్ణ తెలిపారు.





# వైభవంగా మాస కళ్యాణం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగాం జిల్లా పాలకుర్తిలో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో మంగళవారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ,అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి యజమానికి
# ఎమ్మెల్యే రూ.5 వేల బహుమతి



**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి కావడంతో ఇంటి యజమానిని అభినందించి 5వేల రూపాయలను బహుమానంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఉపాధి కల్పనే లక్ష్యం

### స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** లింగాలఘణపురం మండలం నవాబ్ రిజర్వాయర్, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ లలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేశారు. అంతకుముందు నవాబ్ పేటలోని కోదండ రామస్వామి ఆలయాన్ని సందర్శించి రాములవారిని వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి 1కోటి 3లక్షల ప్రతిపాదనల పురోగతి పై ఆలయ ఈవో తో చర్చించారు. కోదండరామస్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధిక రిజర్వాయర్లు ఉన్నాయని వాటిల్లో చేపల పెంపకానికి అనువుగా ఉంటాయని ఈ అవకాశాలను మత్స్య సహకార సంఘాలు, మాదిరాజ్, గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్య కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చాలనే ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక ముదిరాజ్, గంగపుత్ర, మత్స్య సహకార సంఘాల సభ్యులే పెంపకాన్ని చేపట్టాలని కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల నష్టపోతారని సూచించారు. సంఘంలోని సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా అధిక లాభాలను పొందుతారని అన్నారు. అశ్వరావుపల్లి గ్రామానికి అన్ని వైపులా బిటీ రోడ్లు మంజూరు అయ్యాయాని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో, నాపై ఉన్న గౌరవంతో అత్యధికంగా 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆ పనులన్నీ కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో ఉన్న పాలకులు ఏ రకమైన అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికి పాటుపడే వారినే గెలిపించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఇప్పటికే చాలా నష్ట పోయమని, ఆ నష్టాన్ని నేను పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అందుకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో, డిఎఫ్ఓ, ఇతర అధికారులు, ఆయా మాడలాల నాయకులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు ఆర్డీవో ఆఫీస్ ఆస్తి జప్తు



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్డీవో కార్యాలయం ఆస్తి జప్తుకు ఆదేశించిన మహబూబాబాద్ జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన రైతులు సాధు శ్రీనివాసరెడ్డి, సాధు ధర్మారెడ్డి, కొరిపల్లి వెంకన్న ల వ్యవసాయ భూమి 2011 సంవత్సరంలో ఎస్సారెస్పీ కెనాల్ కు ప్రభుత్వం తీసుకుంది. మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించారు, కానీ రైతులు పరిహారం సరిపోలేదని మహబూబాబాద్ జిల్లా కోర్టును ఆశ్రయించగా, మహబూబాబాద్ జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మరికొంత నష్టపరిహారం ఇవ్వాలని తొర్రూర్ ఆర్డీవోను ఆదేశించింది. కోర్టు తీర్పు ప్రకారం డబ్బులు చెల్లించకపోవడంతో 8.10.2025న ఆర్డీవో కార్యాలయ ఆస్తుల జప్తుకు ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం కోర్టు సిబ్బంది, అడ్వకేట్ నరేందర్ లతో వచ్చి ఆర్డీవో కార్యాలయం ఆస్తులను జప్తు చేశారు.




# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో వివిధ కేసులలో రౌడీషీటర్లుగా నమోదైన రౌడీ షీటర్లకు మంగళవారం పాలకుర్తి పోలీస్ సర్కిల్ ఆఫీసులో సిఐ జానకి రామ్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని పాలకుర్తి సర్కిల్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,గొడవలు సృష్టించకూడదని అన్నారు. సత్ప్రవర్తనతో మెలిగిన ఎడల రౌడీ షీట్లను తొలగించడం జరుగుతుంది అని, ఎవరు కూడా అల్లర్లకు పాల్పడకుండా బెదిరింపులకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలుగుతారో వారిని గుర్తించి పై అధికారులకు సూచనలతో రౌడీ షీట్లను తొలగించడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ రాజ్ కుమార్, వెంకటరమణ పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎర్రబెల్లి

పాలకుర్తి వాణి, కొడకండ్ల : కొడకండ్ల మండల రంగాపురం గ్రామంలో వడ్ల కేంద్రాని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కొనుగోలు చేసింది కేవలం రాష్ట్రంలో ఐదు,ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే కొంటామని చెప్పింది, 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు, కానీ ఐదు ఆరు లక్షలకే పరిమితమైందని తెలిపారు. కొన్న వాటికి కూడా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని దాదాపు 1200 కోట్ల రూపాయల వరకు ఎమ్మెస్ పి పెండింగ్ లో ఉందని అన్నారు. దాదాపు 200 కోట్ల అన్నారురూపాయల బోనస్ పెండింగ్‌లో ఉందని, మాటల్లో 24 గంటల్లో బోనస్ ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.పోయిన యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పెద్దవంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుపై శ్రద్ధ పెట్టాలని నేటి ఆధునిక యుగంలో చదువుకున్న ప్రాముఖ్యత గురించి వివరిస్తూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. రోడ్ ప్రయాణంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అత్యవసర పరిస్థితులలో 100 కు ఫోన్ చేయాలని సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నంబర్ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ప్రధానోపాధ్యాయులు కళాధర్, ఉపాధ్యాయులు రమేష్ , కుమార్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, సురేందర్ , సమ్మయ్య , సోమయ్య, రామతార, కానిస్టేబుల్ కళ్యాణ్ పాల్గొన్నారు.




# ఆబ్కారీ ఈఎస్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, వరంగల్ టౌన్ :** గౌడ సంఘాల జేఏసీ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఆబ్కారీ, ప్రొహిబిషన్ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ ను శాలువతో మంగళవారం ఘనంగా సన్మానించారు . అనంతరంగీతా కార్మికుల సమస్యలపై మెమోరండం అందజేశారు. గత రెండు అందజేశారు. సంవత్సరాల నుండి రావలసిన ఎక్స్ గ్రేశాలు వెంటనే ఇవ్వాలి, తాటి చెట్టు ఎక్కే ప్రతి గీతా కార్మికులకు సభ్యతాలు వెంటనే ఇవ్వాలి, వాటితో పాటుగా సేఫ్టీ మోకులు అందించాలి , తాటి చెట్లను ఈత చెట్లను నరికే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతం గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, అనంతుల రమేష్‌గౌడ్,హనుమకొండ జిల్లా నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, మార్కా రవీందర్ గౌడ్, శీలం కర్ణాకర్ గౌడ్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, చిర్రా వెంకట స్వామి గౌడ్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, నాలం సంపత్ గౌడ్, ఆరెల్లి రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341